# రైతు ధాన్యంపై రాజకీయాలు చేయడం దురదృష్టకరం "ఆవుల"






శనివారం 30 మే 2026 పేజీలు : 10



# నియో సిటీ రఘునాథ్ వెంచర్లో అక్రమాలు





- ప్రభుత్వ ఆదాయానికి గండి.
- వాగులు పూడ్చి వెంచర్ ఏర్పాటు.
- వెంచర్ల రోడ్డు ఏర్పాటుకోసం ప్రభుత్వ భూమిలో నుండి మట్టి తరలింపు.
- విద్యుత్ అనుమతులు లేకుండా పనులు.
- రోడ్లకు చెట్లు అడ్డు ఉన్నాయని ఫారెస్ట్ అనుమతి లేకుండానే చెట్లు నరికివేత.
- మునిదేవుని పల్లి 92 ప్రభుత్వ భూమిలో నుండి ఎర్రమట్టి వెంచర్లకు తరలింపు.
- వెంచర్ పనులు పూర్తికాకముందే 105 ప్లాట్లు అమ్మకానికి సిద్ధం.
- సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి






# టీ జి ఐ ఐ సి పారిశ్రామిక ప్రాంతాల్లో ఏం జరుగుతుంది

- కొండలను పిండి చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న కాంట్రాక్టర్లు
- కమిషన్ల రూపంలో పిజిఐఐసి సంస్థకు అప్పచెప్తా ఉన్నామని తెలుపుతున్న కాంట్రాక్టర్లు
- కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం .. భారీ బ్లాస్టింగ్లతో ఇబ్బందులు పడుతున్న రైతులు
- పి జి ఐ ఐ సి వారి శూన్యం



# వివాహ కట్నంగా బైక్ ఇవ్వనందుకు

**భార్యను చంపి ఉరివేసుకొని భర్త మృతి.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** వివాహం తర్వాత అత్త మామ కట్నంగా బైక్ ఇవ్వలేదని భార్యను ఉరివేసి చంపి భర్త ఉరివేసుకొని చనిపోయిన సంఘటన కొండాపూర్ మండలం మారేపల్లి శివారులో చోటుచేసు కుంది. ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన దాసరి అంజయ్య, వయస్సు (25) అనే వ్యక్తి రాంపూర్ తాండ రోడ్డు కు గల మామిడి తోటలో నివాసం ఉంటూ సుమారు శు క్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అతని భార్య అయినా దాసరి యాదమ్మ వయస్సు 20 గత 11 నెలల క్రితం వివాహం చేసుకొని ,ఈ రోజు బైక్ కొని ఇవ్వలేదన్న విషయంలో గొడవపడి ఆమెకు ఉరివేసి చంపి తరువాత అతను చీరతో మామిడి తోటలో మామిడి చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడని తెలిపారు. అని చెప్పి కూతురి మరణం పై తగు చర్య తీసుకోవాలని మృతురాలి తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

# దాడి చేసిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** మనూర్ మండల పరిధిలోని అతిమ్యాల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం నాయకులు సంగారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వార్త సేకరణకు వెళ్లిన రిపోర్టర్ రాములుపై మార్చి 17న ఉపాధ్యాయుడు దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో సహకరించిన గ్రామస్థులపైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రాపాక విజయరాజు వినతిపత్రం అందజే శారు. జర్నలిస్టులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దత్తు రెడ్డి, జర్నలిస్టు సాయిలు ఉన్నారు.

# సంగుపేట అండర్‌పాస్ వద్ద గొడవ సృష్టించిన యువకులపై కేసులు

**-తహశీల్దార్ సమక్షంలో బైండోవర్..**
**-మళ్లీ న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు:పోలీసులు**



**అందోలు, (ప్రజాజ్యోతి):** సంగుపేట అండర్‌పాస్ బ్రిడ్జి సమీపంలో ఇటీవల జరిగిన యువకుల గొడవ ఘటనపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ నెల 26న ఇరు వర్గాలకు చెందిన ఆరుగురు యువకులు పరస్పరం గొడవపడి ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా న్యూసెన్స్ సృష్టించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు గొడవకు పాల్పడిన వారిని గుర్తించి వారి వివరాలు సేకరించారు. మొదటి వర్గానికి చెందిన బంటు వంశీకృష్ణ, మన్నే అనిల్, పెద్దాపురం విష్ణు, రెండో వర్గానికి చెందిన ముద్దసి అహ్మెద్, మహమ్మద్ అబ్దుల్, మహమ్మద్ అస్లం లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం యువకుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి గొడవలు, అల్లర్లు చేయకుండా సత్ప్రవర్తనతో ఉండాలని హెచ్చరించారు. శుక్రవారం తహశీల్దార్ అందోలు సమక్షంలో వారిని బైండోవర్ చేసి హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా రోడ్లపై గొడవలు, న్యూసెన్స్‌లు సృష్టించే వారిపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు.

# మన సమాజం - మన రక్తం



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సదాశివపేట పట్టణంలో ని శ్రీ ఆధ్య హాస్పిటల్లో ఒక పేషెంట్ కు అత్యవ సరంగా రక్తం అవసరం ఉన్నది అని మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామికి తెలియజేయగా నే వెంటనే పేషెంట్ కు సంబంధించినటువంటి పూర్తి వివరాలు గ్రూపులో వెల్లడిం చడం మరియు తెలిసిన వారికి పంపడం ద్వారా కోడూరు శరత్ చంద్ర వెంటనే స్పందించి వారు ఆసుపత్రికి చేరుకొని రక్తం ఇవ్వడం జరిగింది. వారు కూడా ఇప్పటివరకు 42వ సారి రక్తదానం చేయడం జరిగింది. వెంటనే స్పందించి రక్తం అందించినందుకు ఫౌండేషన్ తరపున కోడూరు శర చంద్ర కి ఫౌండేషన్ సభ్యులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్న దని సమాచారం రాగానే అనేక మార్లు ఫౌండేషన్ సభ్యుల ద్వారా మరియు ఇతర సభ్యుల ద్వారా రక్తం అందజేసినట్లు మహేష్ స్వామి అన్నారు అదేవిధంగా. పేషెంట్ కు సంబంధించినటువంటి కుటుంబ సభ్యులు మన సమాజం ఫౌండేషన్ నిర్వాహకులకు మరియు రక్తదానం అందించినటువంటి రక్తదాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పేదల పెన్నిధి డాక్టర్ మైనంపల్లి రోహిత్





**మెదక్ (ప్రజాజ్యోతి) మే 29 :** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను 13 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనారోగ్యాల రీత్యా ప్రైవేటు ఆసుపత్రు లలో చికిత్స చేయించుకొని ఆసుపత్రులలో బిల్లులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న పేదవర్గాలకు చేయూత నివ్వడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 13 మంది లబ్ధిదారులకు 10 లక్షల 85000/- రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో చైర్మన్ కాను గు రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్. దొంతి నరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందు గుల. గంగాధర్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ , కౌన్సిలర్లు శ్రీమతి హరిత నర్సింగ్ రావు , ఎరుకల నరసింహులు , హవారీ రాజశేఖర్ , నాయ కులు కొట్టాల విశ్వం, బొద్దుల కృష్ణ, బుడ్డ రాజు, పూసల సంతు, అశ్రవల్ల బాల రాజ్, చెదల నవీన్, చెప్పాలే సంజీవ్, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేటీ బచావో, బేటీ పఢావో" మరియు "ఎర్లీ చైల్డ్హుడ్" (ప్రారంభ బాల్యం)







**ప్రత్యేక అతిథి లలిత కుమారి డి. డబ్ల్యూ ఓ**

**ఆడపిల్లల పోషణ ఆరోగ్య రక్షణ. కార్యక్రమంలో పై అవగాహన.**

**కల్వ్ ర్., 29.మే. ప్రజా జ్యోతి** ప్రజా పాలన భాగంగా ఈరోజు కల్వ్ ర్ మండల కేంద్రమైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జెభ.ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్హుడ్ అనే అంశం పైన అవగాహన నిర్వహించడం జరిగింది. అవగాహన కార్యక్రమాన్ని కల్వ్ ర్ సర్పంచ్ కోడి గంగారాం ప్రారంభించారు. స్త్రీలకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్య ముఖ్యం విద్యతో తోడు వారి యొక్క ఆరోగ్యం ముఖ్యం రెండు జత అయితే ఆరోగ్యవంతమైన మహిళలుగా ఎదగగలుగుతారు. వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేయూతనిస్తుంది అట్టి అవకాశాలను తప్పకుండా పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని చెప్పారు. జిల్లా అధికారి డబ్ల్యూ.హెచ్.ఓ. లలిత కుమారి మాట్లాడుతూ బేటీ బచావో, బేటీ పఢావో యోజన ఎర్లీ చైల్డ్హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ రెండూ ఎలా సంబంధితమై ఉన్నాయి. "బేటీ బచావో, బేటీ పఢావో" యోజనలో ఎర్లీ చైల్డ్హుడ్ (ప్రారంభ బాల్యం) చాలా ముఖ్యం. బాలికలకు జన్మనాండి మొదలు నాణ్యమైన సంరక్షణ, పోషకాహారం, విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తును సమర్థవంతంగా నిర్మించవచ్చు . ఈ రెండు ఆలోచనలు కలిపి ఆడపిల్లల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నాయి --- జననం నుండినే రక్షణ, ఆరోగ్యం, విద్య మరియు సమాన అవకాశాలు. డాక్టర్ జేబా .మాట్లాడుతూ సరియైన సమయంలో కిషోర్ బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ ఆరోగ్య స్థితి వారికి కావాల్సిన. సంరక్షణ పోషకాహారం విద్య ఆరోగ్యం యొక్క సంపూర్ణ పరిజ్ఞానం కలిగించడమే ముఖ్య ఉద్దేశం. ఇట్టి కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి సునీత స్వప్న కవిత. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది మహిళలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపల్లి శివారు ప్రాంతంలోమధ్యరాత్రి మంటల్లో గొర్రెల కాపర్ల .వలలు, వంట సరుకులు దగ్ధం.



**కల్వ్ ర్. 29.మే. ప్రజా జ్యోతి** రంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్వేర్ లోని మహదేవ్పల్లి గ్రామ పంచాయతీ శివారులో అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో గొర్రెకా పరుల వలలు, నిత్యావసర సరుకులు వద్ద సామాగ్రి ఇతర ఇతర దగ్ధమ య్యాయి. నాగల్గిద్ద మండలానికి చెందిన గొర్రెకా పరులు గొర్రెల మేత కోసం చిన్న పందు పొలాలలో తమ మేకలను వారు నిద్రించడానికి ఉపయోగించుకునే వలలు దాచుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు వరికోయలకు నిప్పంటించడంతో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన వ్యక్తి గొర్రెలను బయటకు పంపడంతో పెను ప్రమాదం తప్పింది. రైతుల అవసర నిమిత్తం పంట సంబంధించిన వరి కొయ్యాలను అంటించిన నిప్పుతో పశువుల తో పాటు బతికి బట్ట కట్టడం.పెద్ద ప్రమాదం నుండి గొర్రెలు. మనుషులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టం.

## బీబీపేట్ గ్రామ : అభివృద్ధి పనులపై వార్డు సభ్యుల ఆగ్రహం.



**కల్వ్ ర్. 29.మే. ప్రజా జ్యోతి** కల్వేర్ మండలం బీబీపేట్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని శుక్రవారం సర్పంచ్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావే శాల్లో చర్చించి, ఆమోదిం చిన అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో అమలు కావ డం లేదని పలువురు సభ్యు లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల ఆలస్యంపై నిలదీశారు. గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని గ్రామంలో ప్రజలకు ఇచ్చిన హామీలు సకాలంలో చలించినట్లయితే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు తో పాటు అభివృద్ధి చేసిన వాళ్లమవుతామని ఇంటికి సంబంధించిన టాక్సు మంచినీటి టాక్సు తదితర అంశాలపై నూతన నిర్మాణానికి సంబంధించిన అభివృద్ధి పనులపై కొంత సమయం వృధా అవుతుందని పలువురు వాడు సభ్యులు వాపోయారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి రంగయ్య, సర్పంచ్ సంతోషవ్వ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ధాన్యంపై రాజకీయాలు చేయడం దురదృష్టకరం "ఆవుల"







**అబద్ధాల రాజకీయాలకు ప్రజలే చెక్ పెడతారు**

**విమర్శలు కాదు... రైతుకు ఉపయోగపడే పని చేయాలి**

**నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఫలించవు**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 29:** నర్సాపూర్ నియోజకవర్గ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. వెల్దుర్తి మండలంలోని మంగళపర్తి, కుకునూరు పిఎసిఎస్ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలను స్వయంగా పరిశీలించిన ఆయన, రైతులు తీసుకొచ్చిన ధాన్యం వర్షాలకు తడవకుండా వెంటనే నిల్వ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి భారీగా ధాన్యం రాకతో గోదాముల కొరత ఏర్పడిన నేపథ్యంలో, అందుబాటులో ఉన్న ప్రతి గోదామును కొనుగోళ్ల కోసం వినియోగించాలని సూచించారు. రైతు కష్టం వృథా కాకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు నమ్మరన్నారు. రైతు పండించిన ప్రతి గింజకు విలువ దక్కాలి, ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు



తీసుకుంటోందని ఆవుల రాజిరెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, మహేష్ రెడ్డి, నరసింహారెడ్డి, తలారి మల్లేష్, కృష్ణా గౌడ్, డీసీఎస్ఓ, డీఎం, ఆర్ఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గుంతపల్లి లో జనగణనను పరిశీలించిన తహశీల్దార్ అశోక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో కొనసాగుతున్న జనగణన ను 2027 ప్రక్రియను తహశీల్దార్ అశోక్ శుక్రవారం పరిశీలించారు. వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సిబ్బంది పకడ్బందీగా పనిచేయాలని ఆదేశించారు. సూపర్వైజర్లకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. కార్యక్రమంలో గణకురాలు అనిత, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు భారీ ఆర్థిక భరోసా

వెల్దుర్తిలో రూ.3.92 కోట్ల రుణాల మంజూరు



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 29:** 99 ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోజు వెల్దుర్తి మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఘనంగా ఋణ మేళా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల పరిధిలోని 6 బ్యాంకుల ద్వారా 31 మహిళా సంఘాలకు మొత్తం రూ.3 కోట్ల 92 లక్షల రుణాల మంజూరుకు సంబంధించిన సాంక్షన్ లెటర్లు అందజేశారు. మహిళలు ఆర్థికంగా మరింత బలపడేందుకు ఈ రుణాలు ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ఆదాయ వనరులు పెంచేందుకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుభాష్ గౌడ్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ హరికిషన్, టీజీబీ బ్యాంక్ మేనేజర్ మధు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే29** పేదల సొంతింటి కల నెరవేడుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు కు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అందుకు లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను విడుదలవారీగా అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ప్రభుత్వం మంజూరు చేయగా ఇందిరమ్మ కమిటీల ద్వారా 2100 ఇండ్లను ఎమ్మెల్యే కోటా కింద 1400 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు వర్షాకాలం సమీపిస్తున్న వేళ లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ కృష్ణ ఏఈ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు రాజీవ్ రెడ్డి , దేవేందర్, సందీప్ కుమార్, లక్ష్మీ శరత్ కుమార్ బొంతమ్మ సంగప్ప యాదమ్మ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామా గౌడ్, సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, అమర్ సింగ్ రాథోడ్ ,యువ నాయకులు పోల నవీన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ కో ఆప్షన్ నెంబర్ మహ్మద్ హైమద్ సర్పంచులు ఎల్లం, రవి యాదవ్ గణేష్ నాయక్ పుండరీకం గౌడ్ వెంకటేశ్వరరావు రమేష్ గౌడ్ బీస పురుషోత్తం పంచాయతీ కార్యదర్శి వెంకటేశం కారోబార్ ఎల్లం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నకిలి విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### హెచ్చరించిన టాస్క్ ఫోర్స్ కమిటీ

### ఏ డి ఏ, ఏ ఎస్సై







**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 29 :** మండలంలోని ఫర్టిలైజర్ దుకాణదారుల షాపులను మండల్ టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీ చేశారు . టాస్క్ ఫోర్స్ కమిటీ లో తహసీల్దార్ , సీఐ మరియు ఏడిఏ సభ్యులుగా ఉన్నారు. శుక్రవారం ఆగ్రోస్ మరియు దుర్గ భవాని, మల్లికార్జున ఫర్టిలైజర్స్ షాపులలోని విత్తనాలు ఎరువు లు, పురుగుమందుల రిజిస్టర్స్ కమిటీ సభ్యులు తనిఖీ చేశారు . ఈ సందర్బంగా ఏ డి ఏ మాట్లాడుతూ రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలను, పురుగుమందులను సకాలంలో అందించవ ల సిందిగా డీలర్స్ సూచించారు అదేవిధం గా మండల ఏ ఎస్సై లక్ష్మి రెడ్డి × మాట్లాడు తూ నకిలీ విత్తనాలను అమ్మిన ఎడల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.ఏ డి ఏ మాట్లాడుతూ ప్రతి డీలరు రోజువారి క్రయవిక్రయాలను రిజిస్టర్లో పొందుప ̆రచాలి .అదేవిధంగా స్టాక్ బోర్డును కనిపించే విధంగా ప్రదర్శించాలి, అధిక ధరలకు అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ శ్వేత కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# చీకట్లో మృత్యుఘంటికలు ప్రమాదానికి కేరాఫ్‌గా ట్రాన్స్‌ఫార్మర్ల కట్ట





**రక్షణ కంచె లేకపోవడంతో భయంలో స్థానికులు -లిపట్టించుకోని విద్యుత్ శాఖ**

**వర్షాకాలం వస్తే పరిస్థితి ఏంటని గ్రామస్తుల ఆందోళనబి**

**అల్లాదుర్గం మే 29 (ప్రజాజ్యోతి)**అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ఈ దృశ్యం నిలువెత్తు నిదర్శనం. చిల్వర్ గ్రామ నడివోడ్డున ఉన్న ఓ కూడలిలో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు రాతి కట్టపై ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, రక్షణ కంచె లేకుండా వదిలేయడంతో స్థానికులు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లను ఇక్కడ ఏర్పాటు చేశారు. రాతి కట్టపై అమర్చి చేతులు దులుపుకున్నారు తప్ప, చుట్టూ కంచె వేయడం గానీ, ప్రమాద హెచ్చరిక బోర్డు పెట్టడం గానీ చేయలేదు. దీంతో కట్ట చుట్టూ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి, విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ కనిపిస్తున్నాయి. ఇది గ్రామ నడి బొడ్డున ఉన్న ప్రధాన దారి కావడంతో రోజూ ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, ఇతర వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. పక్కనే ఇళ్లు కూడా ఉండటంతో చిన్నపిల్లలు ఆడుకుంటూ ఇటు వచ్చే ప్రమాదం ఉంది. రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఈ కట్ట కనిపించక ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు” “రాత్రిపూట గ్రామస్తులు, పశువులు ఇటు వస్తే షాక్ కొట్టి చనిపోయే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో కట్ట చుట్టూ నీరు నిలిస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఏఈ, లైన్‌మెన్లు పట్టించుకోవడం లేదు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?” అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.”ఇటీవల కురిసిన వర్షానికి పక్క ఊరిలో ఇలాగే కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఆవు షాక్‌తో చనిపోయింది. మా ఊరిలో అలా జరగకూడదంటే వెంటనే అధికారులు స్పందించాలి” అని కోరారు.విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం, ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తప్పనిసరిగా రక్షణ కంచె, ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి. కట్ట చుట్టూ మూడు అడుగుల మేర పిచ్చిమొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. కానీ ఇక్కడ ఆ నిబంధనలన్నీ గాలికొదిలేశారు. ఏదైనా ప్రమాదం జరిగితేనే అధికారులకు తెలివొస్తుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కట్ట చుట్టూ వెంటనే ఇనుప కంచె ఏర్పాటు చేయాలి. కిందికి వేలాడుతున్న హైటెన్షన్ వైర్లను సరిచేసి, ఇన్సులేషన్ చేయాలి. “ప్రమాదకరం - దూరంగా ఉండండి” అనే బోర్డులను తెలుగులో ఏర్పాటు చేయాలి. కట్ట చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తను వెంటనే తొలగించాలి. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి, భద్రతా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించే కంటే ముందుగానే మేల్కోవడం మంచిదని అధికారులు గుర్తించాలి

# నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు



**--- ఏడీఏ పుణ్యవతి**

**కౌడిపల్లి ప్రజాజ్యోతి, మే 29:** మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు మండల్ టాస్క్‌ఫోర్స్ కమిటీ శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసింది. ఈ కమిటీలో తహసీల్దార్, ఏడీఏ, ఎస్సై సభ్యులుగా పాల్గొన్నారు. నాగ్సన్‌పల్లి గ్రామంలోని లక్ష్మీ సాయి కోళ్ల పెంపకం యూనిట్‌తో పాటు ఆగ్రోస్ ఫర్టిలైజర్స్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలు మరియు రిజిస్టర్లను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ పుణ్యవతి



మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు సకాలంలో అందేలా డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి డీలర్ రోజువారీ క్రయవిక్రయాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, స్టాక్ బోర్డులను వినియోగదారులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. మండల ఎస్సై అమర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయించినా, అధిక ధరలకు అమ్మకాల జరిపినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి ముద్దుబిడ్డకు దేశసేవలో ల అరుదైన గౌరవం

**ఎన్ఎస్‌జీ కమాండో స్థాయికి ఎంపికైన**

**శంకర్‌కు హృదయ పూర్వక శుభాకాంక్షలు**



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 29:** మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన సదాల లక్ష్మీ నారాయణ కుమారుడు శంకర్ దేశ రక్షణలో అత్యం త ప్రతిష్టా త్మకమైన ఎన్ ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్) కమాండర్ స్థాయికి ఎంపిక కావ డం గ్రామానికే కాదు, మొ త్తం ప్రాం తానికే గర్వ కారణంగా నిలిచింది. ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి ఎదిగి, కఠినమైన శ్రమ, క్రమశిక్షణ, అంకితభావంతో దేశసేవలో ఉన్నత స్థాయిని చేరుకోవడం నిజంగా ప్రతి యువకుడికి ఆదర్శప్రాయమైన విషయం. మిలిటరీలో కమాండో స్థాయికి ప్రమోషన్ పొందడం అనేది ఎంతో అరుదైన గౌరవం. అలాంటి ఘనత సాధించిన శంకర్ పట్టుదల, ధైర్యసాహసాలు ప్రశంసనీయం. దేశ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేసే ఎన్ఎస్‌జీ దళంలో కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా వెల్దుర్తి గ్రామ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. రైతు ఇంటి నుంచి దేశ రక్షణ వరకు... శంకర్ ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకం.ఇలాగే మరిన్ని విజయాలు సాధిస్తూ దేశానికి, తెలంగాణకు, మన వెల్దుర్తి గ్రామానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గ్రామ ప్రజలు, యువత, స్నేహితులు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**విత్తన దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ ముమ్మర తనిఖీలు**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో శుక్రవారం అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మండల వ్యవసాయ అధికారిణి దీపిక, తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రంజిత్ కుమార్’తో కూడిన ‘టాస్క్ ఫోర్స్’ బృందం దుకాణాలను సందర్శించి విత్తనాల లభ్యత, నాణ్యత, స్టాక్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. డీలర్లు విధిగా చెల్లుబాటులో ఉన్న లైసెన్సు కలిగి ఉండాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని స్పష్టం చేశారు. రోజువారీ స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, నివేదికలను వ్యవసాయ శాఖకు అందజేయాలని ఆదేశించారు; నకిలీ విత్తనాలు అమ్మినా, విక్రయాలలో నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పేదింటి బిడ్డలకు ఆసరాగా కల్యాణ లక్ష్మి





**కోటి నాలుగు లక్షల పన్నెండు వేల చెక్కులు పంపిణీ**

**మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్**

**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) మే 29 :** పేద పిల్లల కుటుంబాలకు ఆసరాగా మండలంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల దోహద పడతాయని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా 104 మంది లబ్ధిదారులకు రూ. 1.04 కోట్లు అందజేశారు.పాపన్నపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద మొత్తం 104 చెక్కులను మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ. 1,04,12,064/- శిఒక కోటి నాలుగు లక్షల పన్నెండు వేల అరవై నాలుగు రూపాయలురి విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించి, వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపే లక్ష్యంతో ఈ పథకాలు ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే



తెలిపారు. ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అం డగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరి కి పథకాల లబ్ధి చేకూ రేలా చూస్తామని పే ర్కొన్నారు. కార్య క్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ నరేందర్ గౌడ్,ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి) మే 29:** అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. శుక్రవారం కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కర ణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ యూనస్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## నియో సిటీ
## రఘునాథ్ వెంచర్లో అక్రమాలు.

కొండాపూర్ ప్రజా జ్యోతి

మునిదేవునిపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 85,86,87లో 7 ఎకరాలకు పైగా నియో సిటీ,రఘునాథ్ పేరుతో రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, ఫారెస్ట్, పంచాయితీ, అధికారుల అనుమతులు లేకుండానే కేవలం హెచ్ఎండిఏ అనుమతితో మిగతా సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే ముని దేవుని పల్లి గ్రామ సర్వేనెంబర్ 92 లో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు వందల ట్రిప్పులు ఎర్ర మట్టి వెంచర్ రోడ్డు నిర్మాణం కొరకు రాత్రి వేళల్లో వెంచర్లకు తరలించారు. అక్రమాలకు పాల్పడ్డ వెంచర్ యజమాన్యంపై రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**వెంచర్ రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్లు నరికివేత.**

రోడ్డుకు అడ్డంగా ఉన్న టేకు, మామిడి తదితర చెట్లను ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండానే జెసిబి సహాయంతో తీసి వాగు పక్కన నెట్టేశారు.

**అనుమతి లేకుండానే విద్యుత్ వాడకం**

విద్యుత్ అధికారుల అనుమతులు లేకుండానే వ్యవసాయ విద్యుత్ సహాయంతో అగ్రికల్చర్ బోర్ తో నాన్ అగ్రికల్చర్ పనులు చేస్తున్నారు. వీరిపై విద్యుత్ అధికారులు విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

**వెంచర్ రహదారికి అడ్డు ఉన్నాయని వాగులు మూసివేత**

వెంచర్ లోకి వెళ్లడానికి వాగులు,కాలువలు అడ్డుగా ఉన్నాయని వాటిని పూర్తిగా మూసివేసి వెంచర్ పనులు కొనసాగిస్తున్నారు అసలే ఇది వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వాగులలో నుంచి వచ్చే నీరు కాలువలలో వచ్చే నీరు ఎక్కడికి వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలి.

**పంచాయతీ ఇవ్వవలసిన పది శాతం భూమిమెక్కడ?**

ఒక వెంచర్ ఏర్పాటు చేయాలంటే గ్రామపంచాయతీకి 10శాతం మాడికేజ్ భూమి లేకుండానే వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై పంచాయతీ అధికారులు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**

## ట్రావెల్స్ మినీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ

**హైదరాబాద్:** సరూర్నగర్ సాయిబాబా టెంపుల్ సమీపంలోని మెయిన్ రోడ్డుపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దిల్సుఖ్నగర్ నుంచి చైతన్యపురి వైపు యూ-టర్న్ తీసుకుంటున్న ట్రావెల్స్ మినీ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన కంకర లోడ్ టిప్పర్ లారీ ఢీకొట్టింది.లారీ ఢీకొట్టిన తీవ్రతకు బస్సు అదుపుతప్పి ట్రాఫిక్ బాక్స్పైకి ఎక్కి నిలిచిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే బస్సు మధ్య భాగం పూర్తిగా దెబ్బతింది.సమాచారం అందుకున్న సరూర్నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రమాదం కారణంగా కొంతసేపు ట్రాఫిక్కు అంతరాయం కలగగా, ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సహాయంతో బస్సును రోడ్డుపై నుంచి తొలగించి ట్రాఫిక్ను సాధారణ స్థితికి తీసుకువచ్చారు.

## కారు షెడ్ లో అగ్ని ప్రమాదం

**కుత్బుల్లాపూర్** జీడిమెట్ల సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ లో అగ్ని ప్రమాదం జరిగింది. ఒక కార్ మెకానిక్ షెడ్ లో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు. షెడ్డు లో ఉన్న కారు పూర్తిగా దగ్గం అయింది. ఎలాంటి ప్రాణ నష్టం తిరగలేదు. పూర్తిగా మంటలను అదుపు చేశారు..

# టి జి ఐ ఐ సి పారిశ్రామిక ప్రాంతాల్లో ఏం జరుగుతుంది





- = కొండలను పిండి చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న కాంట్రాక్టర్లు
- - కమిషన్ల రూపంలో పిజిఐఐసి సంస్థకు అప్పచెప్తా ఉన్నామని తెలుపుతున్న కాంట్రాక్టర్లు
- - కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- - భారీ బ్లాస్టింగ్లతో ఇబ్బందులు పడుతున్న రైతులు
- - పి జి ఐ ఐ సి వారి శూన్యం

**మనోహరాబాద్, మే 29 (ప్రజా జ్యోతి)** పి జి ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో ఏం జరుగుతుందనే విషయం అధికారులకు తెలియకుండా తీవ్ర బ్లాస్టింగ్లతో మనోహరాబాద్ మండల్ చుట్టుపక్కల గ్రామాల్లో బెల్లెత్తుతున్నాయి. తూప్రాన్ మండల్ ఘనాపూర్ శివార్ ఆనుకొని మనోహరాబాద్ గ్రామాలు ఉండటంతో బ్లాస్టింగ్లతో ప్రతి గ్రామం పెబ్బేలెత్తుతూ రైతుల పొలాల్లో బోరుబావిలు కూలిపోయి ఇబ్బందులు పడుతున్నామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టి జి ఐ ఐ సి నిర్లక్ష్యంతో కొండాపూర్, తూప్రాన్ మండల్ గన్నాపూర్ శివారులో, బార్ బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా మా గ్రామాలను కాపాడండి అని మనోహరాబాద్ మండల్ గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తూప్రాన్ మండల్ ఘనపూర్ శివారులో 130 ఎకరాల భూమి పరిశ్రమలకు కేటాయించగా అందులో రోడ్లు చదివి చేస్తున్నడంతో విపరీతమైన బ్లాస్టింగులు జరగడంతో మనోహరాబాద్ మండల గ్రామ శివారులో ఉన్న గ్రామాలు ధర్మరాజు పల్లి, కోనాయిపల్లి, పిటి వెంకటాపూర్ ఏజీ, గ్రామాలకు ముప్పు వాటిల్లడంతో పాటు రైతుల భూముల్లో కంకర రాళ్లు పడటంతో కాకుండా బోరు బావులు కూలిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. కొండలను పిండి చేసి కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయల సంపాదిస్తూ గ్రామాల ప్రజల పట్ల రైతుల పొలాల పట్ల కాసుల సంపాదిస్తూ కోట్లాది రూపాయలు ఇబ్బందుల గురి చేస్తున్న ప్రభుత్వం శేషమేరా అంటుందని పలువురు ఆరోపిస్తున్నారు.

## శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు

**హుస్నాబాద్** శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాసారు. తెలంగాణలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాలలో సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. దేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన మైనింగ్ ఇంజనీర్లకు డిమాండ్ పెరుగుతోందిఅయితే,ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలలో బి.టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చాలా మంది విద్యార్థులు, ఆసక్తి మరియు సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రైవేట్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో అధిక ఫీజుల కారణంగా ఈ కోర్సును చదవలేకపోతున్నారు.

## బీజేపీ ప్రశిక్షణ శిబిరంలో తొండ రవి

ప్రగతి రిసార్ట్స్‌లో జరిగిన మహాభియాన్‌కు హాజరైన ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్..

పలువురు నేతలతో కలిసి పాల్గొన్న తొండ రవి..

**శంకర్ పల్లి;** రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో శుక్రవారం నుండి జరుగుతున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026, రంగారెడ్డి జిల్లా రూరల్ ప్రశిక్షణ శిబిరంలో తెలంగాణ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తొండ రవి పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎస్సీ మోర్చా ఎర్రోళ్ల రాజకుమార్, బీర్ల సురేష్, మధుమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనంతరెడ్డి తదితరులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ శిబిరంలో పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

**హైద్రాబాద్ :** ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.ఎల్?నినో ప్రభావంతో ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుత వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.శ్రీలంక వరకు వచ్చి-- ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్? 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

### సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

నైరుతి రుతుపవనాల ఆలస్యం అలా ఉండగా జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్ అన్నారు.

## నిమ్స్‌లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు

**రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.**

**హైద్రాబాద్ :** హైదరాబాద్?లోని ఇన్?స్టిట్యూట్? ఆఫ్? మెడికల్? సైన్సెస్? లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఢిల్లీ ఎయిమ్స్? స్థాయిలో నిమ్స్? సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునీకీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపీట వేయనున్నారు. రేవంత్?రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్?కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్?, సీఎస్?ఆర్? తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఆధునిక క్యాన్సర్? చికిత్సలకు నిమ్స్? శ్రీకారం తాజాగా నెక్స్? జనరేషన్? సీక్వెన్సింగ్? (ఎన్?జీఎస్?) సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నాళ్ల క్రితమే చేపట్టిన ప్రయోగాత్మక పరీక్షలు ఇప్పుడు విజయవంతమవడంతో శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొదటి విడతలో వందల మంది రోగుల శాంపిళ్లను ఎన్?జీఎస్? మిషన్?పై విజయవంతంగా పరీక్షించారు. వారందరికీ ఆధునిక క్యాన్సర్? చికిత్సలు అందించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అత్యాధునిక జన్యుపరీక్షను ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. కార్పొరేట్? ఆసుపత్రుల్లో రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే ఈ పరీక్షను ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితంగా చేయనున్నారు.అందరికీ ఒకే ఔషధం కాదు ఇంత వరకు ఒకే రకం క్యాన్సర్? సోకిన వారికి ఒకేరకం మెడిసన్? ఉండేది. కానీ అది కొంత మందికి పని చేయకపోవడంతో ఆ వ్యాధి మరింత ఎక్కువ అవుతుంది. దీనికి కారణం రోగుల్లో జన్యులోపం వేర్వేరుగా ఉండటమే. ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులకు ఊపిరితిత్తుల క్యాన్సర్? వస్తే వారిలో ఒకరికి ఈజీఎఫ్?ఆర్? జన్యువు మారితే, మరొకరిలో ఏఎల్?కే జన్యువు ఉండే అవకాశం ఉంది. ఈ తేడాను ఎన్?జీఎస్? పరీక్షతో తెలుసుకోవచ్చు. క్యాన్సర్?తో ఏ జన్యువు పాడైంది. ఏ జన్యువు ఎక్కువ మ్యుటేషన్?కు గురై క్యాన్సర్?కు కారణమైందో కచ్చితంగా గుర్తించవచ్చు. ఈ ఔషధంతో ఆ జన్యువుపైనే నేరుగా దాడి చేసే టార్గెటెడ్? థెరపీ, పర్సనలైజ్డ్? మందులను వైద్యులు సిఫార్సు చేయొచ్చు. ముఖ్యంగా స్టేజ్?-4 ఊపిరితిత్తులు, పెద్దపేగు, అండాశయ క్యాన్సర్లు, రొమ్ము, కీమోథెరపీ విఫలమైన వారికి ఎక్కువ ఉపయోగం ఉంటుందని డాక్టర్లు పేర్కొన్నారు.